లెక్చరర్ రాధపై వేధింపులు ఆపాలి

హనుమకొండ చౌరస్తా, మార్చి 1 : వరంగల్ ఎల్బీ బీఎడ్ కాలేజీలో లెక్చరర్ రాధపై వేధింపులు ఆపాలని, వెంటనే మెమో వెనక్కి తీసుకోవాలని పీఆర్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్ డిమాండ్ చేశారు. కాలేజీ సెక్రటరీ ప్రేమ్‌కుమార్‌రెడ్డి సోమవారం నుంచి తనను క్లాస్ బోధించనివ్వడం లేదని రాధ ఆవేదన వ్యక్తం చేసినట్లు చెప్పారు. రాధపై కక్షపూరిత ధోరణి మానుకోవాలని, తిరిగి విధుల్లోకి తీసుకుని పాత టైంటేబుల్ ప్రకారమే క్లాసెస్ ఇచ్చి, తగిన న్యాయం చేయాలన్నారు. లేకుంటే పీఆర్టీయూ ఆధ్వర్యంలో రాధకు మద్దతుగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

కేయూ వివేకానంద రీసెర్చ్ స్కాలర్ హాస్టల్ జాయింట్ డైరెక్టర్‌గా సాంబశివరావు

హనుమకొండ చౌరస్తా, మార్చి 1 : కేయూ వివేకానంద రీసెర్చ్ స్కాలర్ హాస్టల్ జాయింట్ డైరెక్టర్‌గా అర్థశాస్త్ర విభాగం సహాయ ఆచార్యులు అంకశాల సాంబశివరావుని నియమిస్తూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సాంబశివరావును పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

రైతు కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాగుర్ల

రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోషన్ కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల

మొగుళ్లపల్లి, మార్చి 1 : అప్పుల బాధతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన మండల కేంద్రానికి చెందిన రైతు అరికాంతపు రాజు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోషన్ కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఆయన పరామర్శించారు. రాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రూ.5వేల ఆర్థికసాయం అందించారు. అనంతరం రాజు మృతికి సంబంధించిన కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు రాజు కుటుంబం సభ్యులతో కలిసి నాగూర్ల విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయ సాగు పెట్టుబడికి తెచ్చిన అప్పులు తీర్చలేక ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకున్న పాపాన పోకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం హామీల పేరుతో పబ్బం గడుపుతూ ప్రజలకు శఠగోపం పెడుతున్నారని విమర్శించారు. పంట పొలాలకు సాగునీరు అందక, మిర్చి పంటకు గిట్టుబాటు మద్దతు ధర లేక ఎంతోమంది రైతులు పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు తీర్చలేమనే బెంగతో వ్యవసాయ భూముల వద్దనే పురుగులమందు తాగుతూ, ఉరేసుకొని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్సీ కాలనీలో ఇటీవల మృతి చెందిన బండారి భీమయ్య కుటుంబాన్ని నాగుర్ల పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేశ్, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, టౌన్ గ్రామ శాఖ అధ్యక్షులు గుడిమల్ల రమేశ్, ప్రధాన కార్యదర్శి ఎర్రబాటి మహేందర్, ఉపాధ్యక్షులు రంపిస రాజేందర్, లీడర్లు బొల్లేని రవికుమార్, బండారి భిక్షపతి, పడిదల జగ్గారావు, మోడే రాజు, వనం రాజయ్య, అరికాంతపు అన్నారెడ్డి, దేవునూరి కుమార్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

CHANGE OF NAME
I, BAIRI MADHAVI W/o BAIRI MURALIKRISHNA R/o. H.No. 11-23-283, L.B. Nagar, Warangal Mandal, Warangal District, Telangana. My name Changed from RAVULA JAYASREE to BAIRI MADHAVI W/o BAIRI MURALIKRISHNA for all purposes.

DUPLEX HOUSE FOR SALE

★G+2 New Constructed Duplex House For Sale at Prime Location. Near Hanuman Junction Wgl. Ready to Occupy (Ground Two Car Parking + Single Bed Room, 1&2nd Duplex + Pent House. Cont: 8985694099.
NTW-6562

BUSINESS OFFER
★@ SUBEDARI... A well known local brand running successfully since 12+ years with excellent Goodwill (Brand & Product wise).. Launched with an intension of spreading chain of stores in tier 2 cities. Handpicked & In-house products of Men, Women, Kids & Home furnishing with an idea of concept retailing. Now looking for Dynamic, Enthusiast and Sound Entrepreneurs to Take Over & Develop to next level. Interested Parties OR Individuals ready to invest 55 to 65 lakhs approx. may Contact: 6300220044.
NTW-000

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
jobs Apply Now!
★లేడీ టెలికాలర్స్, బ్యాగ్‌రౌండ్ పెయింటర్స్, కార్టూన్స్ వేసే ఆర్టిస్టులు వెంటనే కావలెను. సంప్రదించండి: 8074288199, హైదరాబాద్.
NT-329857

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కేయూలో 18, 19న జాతీయ సదస్సు

పోస్టర్లు ఆవిష్కరించిన వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ రామచంద్రం

సదస్సు పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ రామచంద్రం

హనుమకొండ చౌరస్తా, మార్చి 1 : కాకతీయ విశ్వవిద్యాలయ ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో '75 ఇయర్స్ ఆఫ్ ఇండియన్ కాన్‌స్టిట్యూషన్–మైల్‌స్టోన్స్–ఇష్యూస్ అండ్ చాలెంజెస్' అనే అంశంపై ఈ నెల 18, 19వ తేదీల్లో సదస్సు నిర్వహిస్తున్నట్లు సెల్ డైరెక్టర్ రాజమణి తెలిపారు. సదస్సుకు సంబంధించిన పోస్టర్లను వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ రామచంద్రంతో కలిసి ఆమె శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు సురేశ్‌లాల్, చిర్రా రాజు, పుల్లూరి సుధాకర్, గాదె సమ్మయ్య, మనోహర్, మల్లికార్జునరెడ్డి, శ్రీనివాస్, రామనాథ్‌కిషన్ పాల్గొన్నారు.

ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ పదవీకాలం పొడిగింపు..

కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా జ్యోతిని కొనసాగిస్తూ రిజిస్ట్రార్ రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. జ్యోతి మరో సంవత్సరం ఈ పదవిలో కొనసాగుతారన్నారు.

కేయూలో రెండు రోజుల వర్క్‌షాప్..

కాకతీయ విశ్వవిద్యాలయ జువాలజీ విభాగ ఆధ్వర్యంలో ఇండియన్ అకాడమీ అఫ్ సైన్స్, ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ, ది నేషనల్ సైన్స్ అకాడమీ అఫ్ ఇండియా సహకారంతో ఈ నెల 5, 6 తేదీల్లో 'అప్లికేషన్స్ ఆఫ్ రీకాంబినెంట్ డీఎన్ఏ టెక్నాలజీ ఇన్ హెల్త్‌కేర్' అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు వర్క్‌షాప్ కో ఆర్డినేటర్ షమిత తెలిపారు. సదస్సు పోస్టర్లను వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ రామచంద్రంతో కలిసి ఆమె ఆవిష్కరించారు. డీన్ హనుమంతు, పాలక మండలి సభ్యులు అని తారెడ్డి, ఈసం నారాయణ, మామిడాల ఇస్తారి, వెంకయ్య, మేఘనారావు పాల్గొన్నారు.

విషాహారం తిని రెండు నెమళ్లు మృతి

కమలాపూర్ పశు వైద్యశాలలో నెమలికి చికిత్స చేస్తున్న వైద్య సిబ్బంది

కమలాపూర్, మార్చి 1 : మండల కేంద్రంలోని సమ్మక్క–సారలమ్మ గుట్ట ప్రాంతంలో విషాహారం తిని రెండు నెమళ్లు మృతి చెందినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రిసిల్లా శనివారం తెలిపారు. పొలాల్లో క్రిమిసంహారక రసాయనాలు చల్లిన పదార్థాలను తిని అక్కడికక్కడే ఒక నెమలి చనిపోయింది. మరొకటి ప్రాణంతో కొట్టుమిట్టాడుతుండడంతో చికిత్స కోసం పశు వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స చేయించి జూపార్క్‌కు తరలించగా, అక్కడ మృతి చెందినట్లు చెప్పారు. నెమళ్లకు పోస్టుమార్టం చేయగా విషాహారం తిని మృతి చెందినట్లు గుర్తించినట్లు వెల్లడించారు.

విద్యార్థులతో ప్రిన్సిపాల్ రాజశ్రీరెడ్డి

సుమతీరెడ్డిలో ఐడియాథాన్ పోటీలు

హసన్‌పర్తి, మార్చి 1 : అనంతసాగర్ శివారులోని సుమతీరెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ ఫర్ తెలంగాణ యూత్ ఐడియాథన్ తుది దశ పోటీలు శనివారం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ రాజశ్రీరెడ్డి తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరిలో నిర్వహించిన ఐడియాథాన్ మొదటి దశ పోటీల్లో 50 జట్ల ఎంపికయ్యాయన్నారు. కాగా, టాస్క్ ప్రాజెక్ట్ మేనేజర్ బాలు ప్రవరాఖ్య, సుమతీరెడ్డి హాజరై ఉమెన్స్ ఇన్నోవేషన్, స్టార్టప్ హబ్ వీడియోలను ఆవిష్కరించారు. న్యాయ నిర్ణేతలుగా శ్రీరాం సంకీర్త్ వ్యహరించారు. కార్యక్రమంలో హెడ్ హెల్డ్ మైఫౌండేషన్ మేనేజర్ అర్జున్‌కుమార్, ప్రశాంత్, ఝాన్సీరాణి, వివిధ విభాగాధిపతులు సుదర్శన్, మహేందర్, శ్రీవాణి పాల్గొన్నారు.

కిట్స్‌లో కాలేజియేట్ టోర్నమెంట్ ప్రారంభం

హసన్‌పర్తి, మార్చి 1 : ఎర్రగట్టుగుట్ట సమీపంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రొఫెషనల్ కాలేజియేట్ టోర్నమెంట్– కిట్స్ ట్రోఫీని శనివారం ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ ట్రోఫీని హనుమకొండ జిల్లా యువజన, క్రీడాధికారి, భారత రెజ్లింగ్ కోచ్ అశోక్‌కుమార్ ప్రారంభించారన్నారు. బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఫుట్‌బాల్, కబడ్డీ పోటీలు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కిట్స్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ రమేశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పీఆర్‌వో ప్రభాకరాచారి పాల్గొన్నారు.

సోషల్ సర్వీసెస్‌లో కేశవరెడ్డికి డాక్టరేట్

అవార్డు అందుకుంటున్న కేశవరెడ్డి

హనుమకొండ, మార్చి 1 : హనుమకొండకు చెందిన రెంటాల కేశవరెడ్డికి సోషల్ సర్వీసెస్ కింద కేంబ్రిడ్జి యూనివర్సిటీ పీహెచ్‌డీ ప్రకటించింది. శనివారం ఢిల్లీలోని కేంబ్రిడ్జి యూనివర్సిటీలో జరిగిన కాన్వకేషన్ కార్యక్రమంలో డాక్టరేట్ పట్టా అందుకున్నాడు. ఉద్యోగ విరమణ తర్వాత కేశవరెడ్డి కరోనా సమయంలో ఎంతో మందికి చేయత ఇచ్చాడు. హెల్త్ క్యాంపులు నిర్వహించాడు. అప్పటి ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్ చేపట్టిన కార్యక్రమాల్లో పాల్గొన్నాడు. ఆయనకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి అభినందనలు తెలిపారు.

ప్రోగ్రెస్ స్కూల్‌లో 'ఇన్నోవేటివ్ ఫెస్ట్ ఆఫ్ అటల్'

సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

హనుమకొండ చౌరస్తా, మార్చి 1 : హనుమకొండ రెడ్డికాలనీలోని ప్రోగ్రెస్ స్కూల్‌లో 'ప్రోగ్రెస్ ఇన్నోవేటివ్ ఫెస్ట్ ఆఫ్ అటల్' కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు 86 ప్రాజెక్టులను ప్రదర్శనకు ఉంచారు. పాఠశాల కరస్పాండెంట్ మల్లాడి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లోని సృజనాత్మకతను మరింత ప్రోత్సహిస్తే భవిష్యత్‌లో అపూర్వ ప్రదర్శనలు రూపొందించగలరన్నారు. పాఠశాల డైరెక్టర్ ఆశిష్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రోగ్రెస్ స్కూల్‌లో అత్యాధునిక పరికరాలతో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఏర్పాటు చేయడం గర్వకారణమని, విద్యార్థులు దీని ప్రయోజనాలు పొందాలన్నారు.

పశువులకు ఉచిత గర్భ ధారణ పరీక్షలు

శాయంపేట, మార్చి 1 : మండలంలోని సూరంపేట గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. పశువైద్యాధికారి సునీల్ శిబిరాన్ని ప్రారంభించారు. లింగనిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయడం వల్ల మేలు జాతి ఆడ దూడలు వృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. 32 పశువులకు గర్భధారణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

రెడ్డి రైతు సహకార పరపతి సంఘం అధ్యక్షుడు వంగాల భగవాన్‌రెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి

రెడ్డి సంఘం బలోపేతానికి కృషి చేస్తా..

ఆత్మకూరు, మార్చి 1 : రెడ్డి సంఘాన్ని బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని రెడ్డి రైతు సహకార పరపతి సంఘం అధ్యక్షుడు వంగాల భగవాన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో రెడ్డి సంఘం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వంగాల భగవన్‌రెడ్డి, కట్కూరి విజేందర్ రెడ్డిని మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రేవూరి సంపత్‌రెడ్డి, పంచలింగాల శివాలయ కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి, సంఘం మాజీ చైర్మన్ రేవూరి ప్రభాకర్‌రెడ్డి, జిన్నా వెంకన్న, వంగాల సీతారాంరెడ్డి సత్కరించారు.

ప్రజల వద్దకే తపాలా సేవలు

ఇంటికి వెళ్లి వృద్ధురాలికి పింఛన్ అందిస్తున్న అనంతరామ్‌నాయక్

శాయంపేట, మార్చి 1 : ప్రజల వద్దకే తపాల సేవలను తీసుకెళ్తున్నట్లు తపాలా శాఖ పరకాల డివిజన్ అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ అనంతరామ్‌నాయక్ అన్నారు. మండలంలోని కొప్పుల గ్రామంలో ఆసరా పెన్షన్, ఉపాధి హామీ నగదును లబ్ధిదారులకు అందించారు. అలాగే కొండేటి సూరమ్మకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ అందజేశారు. పోస్టాఫీసులో కేవలం రూ.755లకే రూ.15లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామని, ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.కార్యక్రమంలో సిబ్బంది సంతోష్, కృష్ణ పాల్గొన్నారు.

సొమ్మసిల్లి పడిపోయిన మతిస్థిమితంలేని మహిళ

ఆస్పత్రికి తరలించిన కానిస్టేబుల్

సొమ్మసిల్లి పడిపోయిన మహిళను పైకి లేపుతున్న వీసీ వెంకటేశ్వర్లు

భీమదేవరపల్లి, మార్చి 1 : సిద్దిపేట–హనుమకొండ ప్రధాన రహదారిపై మతిస్థిమితం లేని మహిళ సొమ్మసిల్లి పడిపోగా సమయానికి ఆస్పత్రికి తరలించి కానిస్టేబుల్ పరికి వెంకటేశ్వర్లు మానవత్వం చాటుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. పెట్రోకార్‌లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు ముల్కనూరు మహిళా సహకార డెయిరీ వైపు వెళ్లాడు. ఈ క్రమంలో మతిస్థిమితంలేని ఒక మహిళ సొమ్మసిల్లి పడిపోయి ఉంది. ఆమె వద్దకు వెళ్లిన కానిస్టేబుల్ వెంటనే 108కి సమాచారం అందించాడు. ఆమె వద్ద ఉన్న సంచిలో ఆధార్‌కార్డు ఆధారంగా ఆమె పేరు మైలారం అలివేల, మహబూబ్‌నగర్ జిల్లా గోపాల్‌పేట మండలం కొంకలాపల్లి గ్రామంగా గుర్తించామని, అక్కడి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందిస్తామని ఎస్సై నంద్రు సాయిబాబు తెలిపారు. మతిస్థిమితంలేని మహిళను వెంటనే వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. కానిస్టేబుల్‌ను పలువురు అభినందించారు.

పంట బీమా అమలు చేయాలి

పరకాల, మార్చి 1 : రైతుల కు మేలు కలిగేలా రాష్ట్ర ప్రభు త్వం పంట బీమా పథకాన్ని అ మలు చేయాలని రైతు రక్షణ స మితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు డిమాండ్ చే శారు. ఈ మేరకు పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో నారాయణకు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యాసంగిలో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో వరి సాగవుతుండగా చాలా వరకు దోమ పోటు, అగ్గి తెగులు, అకాల వర్షాలతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. దీంతో ప్రభుత్వ సహాయం కోసం రైతులు ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట బీమా అమలు అయితే రైతులకు నష్టం వాటిల్లకుండా ఉంటుందన్నారు. రైతులు బాపురావు, సతీశ్, రవీందర్ పాల్గొన్నారు.

మాదిగ అమరుల త్యాగఫలితమే వర్గీకరణ

కాజీపేట : మాదిగ అమరులకు కాజీపేట నివాళులర్పిస్తున్న మాదిగ మహాజనుల వేదిక సభ్యులు

కాజీపేట/ఆత్మకూరు/కమలాపూర్/ధర్మసాగర్/హనుమకొండ చౌరస్తా, మార్చి 1 : ఎస్సీ వర్గీకరణ పోరులో అశువులు బాసిన మాదిగ అమరుల త్యాగ ఫలితంగానే ఏబీసీడీ వర్గీకరణ జరుగుతున్నదని మాదిగ మహాజనుల వేదిక కన్వీనర్ గబ్బెట శ్రీనివాస్ అన్నారు. కాజీపేట చౌరస్తాలో మాదిగ మహాజనుల వేదిక ఆధ్వర్యంలో వర్గీకరణ పోరులో అమరులైన వారికి శనివారం శ్రద్ధాంజలి ఘటించారు. 2009లో ఎస్సీ వర్గీరణ కోసం ప్రాణాలు అర్పించిన సురేందర్, దామోదర్, మహేశ్‌ల త్యాగం వృధా కాలేదన్నారు. ఏబీసీడీ వర్గీకరణకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా నాయకుడు అర్వం స్వామి డిమాండ్ చేశారు. ఆత్మకూరులో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు నద్దునూరి రఘు ఆధ్వర్యంలో మాదిగ అమరుల దినోత్సవం నిర్వహించారు. కమలాపూర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ అమరులకు ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం నివాళులర్పించారు. ధర్మసాగర్‌లో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు సోంపెల్లి అన్వేశ్ ఆధ్వర్యంలో మాదిగ అమరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతిసాగర్ హాజరయ్యారు. హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన అమరుల సంస్మరణ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జాతీయ నేత మందకుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్, ఎంఎస్పీ జాతీయ నేతలు వేల్పుల సూరన్న, బొడ్డు దయాకర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేశ్ పాల్గొన్నారు.

భద్రకాళీ హుండీ ఆదాయం రూ. 66 లక్షలు

వరంగల్, మార్చి 1 : భద్రకాళీ ఆలయ హుండీలను మహా మండపంలో దేవాదాయ శాఖ సూపరింటెండెంట్ ప్రసాద్ పర్యవేక్షణలో ఈవో శేషుభారతి, ప్రధాన అర్చకులు శేషు నేతృత్వంలో శనివారం లెక్కించారు. రూ. 66,00,196 ఆదాయం వచ్చింది. హుండీలో 186 యూఎస్ డాలర్లు, 200 ఒమన్ బైసా, 10 ఇంగ్లాండ్ పౌండ్లు, 11 మలేషియా రింగెట్స్, 15 యూరోలు,10 యూఏఈ ధిర్హమ్స్, 1 సౌదీ అరేబియా రియాల్, 1 ఖతర్ దినార్, 2 సింగపూర్ డాలర్లు, 2వేల టాంజానియా కరెన్సీ లభించినట్లు ఆలయ ఈవో తెలిపారు. హుండీలో లభించిన మిశ్రమ బంగారం, వెండి వస్తువులను తిరిగి హుండీలో వేశారు.

విద్యుత్ మీటర్లు టాంపరింగ్ చేస్తే క్రిమినల్ కేసులు

హనుమకొండ, మార్చి 1 : విద్యుత్ మీటర్లు తిరుగకుండా టాంపరింగ్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని విజిలెన్స్ పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల కొంతమంది మీటర్ తిరగకుండా చేస్తామని వినియోగదారుల వద్దకు వచ్చి డబ్బులు తీసుకొని మీటర్‌లోని కొన్ని వైర్లను కట్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని విజిలెన్స్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. ఇలా ఎవరైనా వస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇలా మీటర్ టాంపరింగ్ చేసినందుకు హనుమకొండ చౌరస్తాలోని రెడీ మేడ్ బట్టల వ్యాపారి ఆడెపు నవీన్‌పై క్రిమినల్ కేస్ నమోదు చేసినట్లు తెలిపారు.

ఉద్యోగుల సమస్యలకు త్వరలోనే పరిష్కారం

హనుమకొండ, మార్చి 1 : ఉద్యోగుల సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయని టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని టీఎన్జీవోస్ భవన్‌లో జిల్లా యూనియన్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు శనివారం కేంద్ర సంఘం అధ్యక్షుడు జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేశ్, గౌరవాధ్యక్షుడు శ్యామ్ సుందర్, కేంద్ర సంఘం నేతలు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, రాము నాయక్, లక్ష్మీప్రసాద్, జిల్లా నేతలు సలీం, రాజమౌళి, సురేశ్, రాజేశ్‌ఖన్నా, భరత్, రామాంజనేయులు, రామ్‌ప్రసాద్, రాజీవ్, ప్రణయ్, పృథ్వి, శ్రీనివాస్, సుధాకర్, అలీ, వంశీ పాల్గొన్నారు.

క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో కేయూ బీపీఈడీ విద్యార్థుల ఎంపిక

ఎంపికైన కేయూ బీపీఈడీ విద్యార్థులు

హనుమకొండ చౌరస్తా, మార్చి 1 : క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాలకు చెందిన 8 మంది బీపీఈడీ విద్యార్థులు బెంగళూరు స్పోర్ట్స్ విలేజ్‌కు ఎంపికైనట్లు కాలేజీ ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు నాలుగో సెమిస్టర్ అనంతరం హైదరాబాద్ లేదా బెంగళూరులోని స్పోర్ట్స్ విలేజ్ పాఠశాలలో పని చేయాల్సి ఉంటుందన్నారు. వార్షిక వేతనం రూ.3లక్షలు ఉంటుందని, మరికొందరిని తీసుకోడానికి స్పోర్ట్స్ విలేజ్ ఆసక్తి కనబరిచిందని తెలిపారు. స్పోర్ట్స్ విలేజ్ బాధ్యులు నాగబాబు, రాజన్, శ్వేత పాల్గొన్నారు.

నేడు వెయ్యి స్తంభాల గుడిలో అంతర్రాష్ట్ర సాంస్కృతికోత్సవం

హనుమకొండ చౌరస్తా, మార్చి 1 : చారిత్రక వెయ్యి స్తంభాల గుడి ప్రాంగణం లో కేరళ, తెలంగాణ జానపద కళా సాంస్కృతిక ఉత్స వం ఆదివారం నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేం ద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేశ్ చింతల, కూరపాటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కూరపాటి రమేశ్ తెలిపారు. శనివారం హనుమకొండలోని ప్రెస్ క్లబ్‌లో వారు మాట్లాడారు. వరంగల్ నెహ్రూ యువ కేంద్రం, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యతను పెంపొందించడం కోసం ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంలో భా గంగా కేరళ రాష్ట్రం నుంచి 27 మంది యువతీయువకులు వరంగల్‌కు వచ్చారని తెలిపారు. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఎఫ్ బాధ